శ్రీ దత్తాత్రేయ శతకము

13378

శ్రీరస్తు.

శ్రీదత్తాత్రేయశతకము.

ఇది

బ్రహ్మశ్రీ శతావధాని విశుపాటి చిదంబరశాస్త్రి

ప్రణీతము.

మొదటి కూర్పు 500 కాపీలు.

చంద్రికా ముద్రాక్షరశాల

గుంటూరు

1916.

శ్రీరస్తు.

శ్రీదత్తాత్రేయశతకము.

ఇది

బ్ర॥ శ్రీ॥ శతావధాని పిసుపాటి చిదంబరశాస్త్రిచే

రచియింపఁబడి

శ్రీబ్రహ్మానంద సరస్వతీస్వామివారి యాజ్ఞానుసారముగ

గుంటూరులోనుండు హైకోర్టు వకీలు బ్ర॥ శ్రీ॥

గోవిందరాజు వెంకట శ్రీనివాసరావు గారిచే

ప్రకటింపఁబడియె.

మొదటి కూర్పు 500 కాపీలు.

చంద్రికా ముద్రాక్షరశాల

గుంటూరు

1916.

శ్రీ:

విజ్ఞాపనము

సహృదయులారా!

నే నొక కార్యాంతరవశమున గుంటూరునకు రాఁగలిగినసమయమందు శ్రీ బ్రహ్మానంద సరస్వతీస్వామివారి యంతేవాసులును దత్తాత్రేయసేవా పరాయణులునగు బ్రం॥ శ్రీ గోవిందరాజ వేంకట శ్రీనివాసరావుపంతులుగారు నన్నుంజూచి తమయంతరంగమందుండు సమ్మోదవారిధితరంగ పరంపర లుప్పొంగ శ్రీదత్తాత్రేయ శతక మొక్కటి యాంధ్రమందు రచియించి లోకముందరింపఁ జేయుట మేలని భాషించుచు దేవభాషలోనుండు బ్రహ్మాండ పురాణాంతర్గతంబగు దత్తాత్రేయమాహాత్మ్యమను నొక్క మహాగ్రంథము దీనికిమాతృకగానొసంగ దానికంగీకరించి యథామతి నామాహాత్మ్యముందిలకించి దాని యనుపమమై ఖరీనై పుణ్య మాత్మ కపరిమితానందముంగొల్పఁ గొన్నిచోట్ల నాగైర్వాణి ననుసరించియు మఱికొన్నిచోట్ల స్వాభీష్టమ్ము ననుసరించియు యోగతత్త్వప్రధానముగ నీదత్తాత్రేయశతకము పరిసమాప్తినొందించి యిందుఁగల గుణాగుణములు విద్వజ్జనహృదయగోచరములగుటచేనింతతో విరమించుచున్నాఁడ.

ఇట్లు

పి. చిదంబరశాస్త్రి

శ్రీదత్తాత్రేయశతకము

మ॥ కలిగింపన్ విధియంచు రక్షసలుపంగా విష్ణువంచుం బయిన్
బొలియింపన్ హరుఁడంచు నేటికి వృధా ముమ్మూర్తులంచాత్మలో
పలనూహించి సృజింపఁ బోషణము సేయంగూడ నీవే త్రిమూ
ర్తులరూపంబులఁ దాల్చితే భువనబంధూ! దత్తయోగీశ్వరా॥

మ॥ మునుమోదమ్మున శౌనకాదిమునిసోముల్ నైమిశారణ్యమం
దునదత్తేశుచరిత్ర సెప్పుమనినన్ సూతుండు హస్తద్వయం
బును జోడించి మనంబునందు నిను సంబోధించి ధ్యానింపనో
య్యనఁ బ్రత్యక్షవరంబు లిచ్చితివి కాదా! దత్తయోగీశ్వరా॥

మ॥ వశమై నీవనసూయకై దుగ్రహముల్ పైనుండఁగాఁ బూర్ణిమా
శశిచందంబున మార్గశీర్షమనుమాసంబందు నా పైఁజతు
ర్దశియందున్ సితపక్షమందు బుధవారంబందు జన్మించి వే
యిశుభంబుల్ సమకూర్చినావృగద తండ్రీ! దత్తయోగీశ్వరా॥

మ॥ క్షమతోఁ సాంకృతిముఖ్యశిష్యులకు వాత్సల్యంబు సంధిల్లఁ దూ
ర్ణముగా నింద్రియనిగ్రహక్రమము ప్రాణాయామమష్టాంగయో
గములాపై నవధూతలక్షణము లింకంగొన్ని విద్యారహ
స్యములం జెప్పితి వేమి నీమహిమ మప్పా! దత్తయోగీశ్వరా॥

శా॥ సత్త్వాస్ఫూర్తి వహించుచున్ “వితరతిజ్ఞానం ద్వితీయేయుగే
దత్తో” యన్న ప్రమాణవాక్యమును సార్థక్యంబు నొందించుచున్
ముత్తింగాంచుఁ దెఱంగు నాశ్రితులకున్ బోధించుచున్ జ్ఞాన సం
పత్తిం బొల్చెద వేమి నీచరితమప్పా! దత్తయోగీశ్వరా॥

శా॥ స్వఃకామ్యంబు భవద్వచఃక్రమము దేవా! మాఘమందుష్ణరో
చిఃకాంతుండు రయంబునన్ మకరరాశిం బొందియుండంగఁ బ్రా

తఃకాలంబునఁ జేయుస్నానమున దగ్ధంబయ్యెడిన్ బాప మో
జఃకాంతి ప్రభలెచ్చునంటివి మహేశా! దత్తయోగీశ్వరా!

శా॥ పూజ్యంబైన త్వదీయ మంత్రము సతంబున్ నెమ్మి ధ్యానించుచున్
ప్రాజ్యంబైన ప్రభావముంగని ప్రపంచాతీత వృత్తిన్ మనో
రాజ్యం బాఁపిన విష్ణుదత్తుఁడను విప్రస్వామికిన్ మోక్షసా
మ్రాజ్యం బిచ్చితి వేమనందుఁ బరమాత్మా! దత్తయోగీశ్వరా!

శా॥ ప్రాణాయామవిధంబునన్ లఘువు మధ్యంబుత్తరంబంచు వ
క్కాణింపంబడు దాని గుర్తెఱిఁగి నిష్కామస్థితిన్ సౌఖ్యని
శ్రేణీభూతము యోగమొందుఁదనకున్ జేయూతఁగా యోగిని
ర్వాణానందము నొందు నంటి వవికల్పా! దత్తయోగీశ్వరా!

శా॥ తానే నాఁటికిఁ బోఁడు మృత్యువలె మిథ్యాభూతముల్ దేహసం
తానంబుల్ చనుఁ గుండలట్లిచటఁ జింతన్ జెందరాదన్న వి
జ్ఞానంబుండినవానికే కలుగు మోక్షంబంటి సందేహమే
మీనీమాట వరాలమూట గద స్వామీ! దత్తయోగీశ్వరా!

మ॥ రయమే పారఁగఁ గుక్షి కర్ణ రసనా ఘ్రాణాక్షి జిహ్వా త్వగిం
ద్రియముల్ నాయకు నాత్మ వల్లభలరీతిన్ దన్ను బాధించు నె
మ్మెయి నీకీలు గ్రహించి పండితుఁడు బల్మిన్ వాని శిక్షింప నెం
తయు సౌఖ్యమ్ము ఘటించు నంటి వనవద్యా! దత్తయోగీశ్వరా!

మ॥ తన హృద్దేశమునుండి తంతువితతిన్ దాఁ దీసి పైపైకి నో
య్యననందే విహరించి సాలెపురువప్పా! దానిఁ బైలో నిమి
డ్చునరీతిన్ బరమేశ్వరుండు జగమున్ సృష్టించి క్రీడించి పైఁ
దనయందే యిమిడించు నంటివి మహాత్మా! దత్తయోగీశ్వరా!

మ॥ ఒక చేతన్ డమరున్ మఱొక్కట దరం బొక్కంటఁ జక్రంబు వే
ఱొకటన్ శూలమును గమండులువుఁ బైనొక్కంట రుద్రాక్షమా
లిక యొక్కంటను దాల్చి యాఱు భుజముల్ దీపింపఁగా మూఁడు మ
స్తకముల్ గల్గి వెలుంగుచుండెదవు తాతా! దత్తయోగీశ్వరా!

మ॥ తొలిదుర్వారపిశాచ బద్ధుఁడగుపుత్రుఁ జూచిచింతామహా
జలధింగూలెడు దేవశర్మకుఁ బ్రయాసంబింతయుఁ లేక కాం
దలపాటారఁగ నస్త్రమంత్రములచేతన్ నష్టదుష్టగ్రహం
బులఁబోఁగొట్టెడిశక్తి నిచ్చితివి బాబూ! దత్తయోగీశ్వరా॥

శా॥ సమ్మోదమ్మున గానముఁ భరతశాస్త్రమ్ముఁ గవిత్వమ్ము నృ
త్యమ్ముఁ బౌద్ధము శబ్దశాస్త్రము నయువ్యాయామముఁ శిల్పశా
స్త్రమ్ముఁ గూడఁ గ్రమక్రమమ్ముగను మోక్షప్రాప్తికే హేతుభూ
తమ్ముల్ గాన గ్రహించుటొప్పుననలేదా? దత్తయోగీశ్వరా॥

శా॥ జ్ఞానంబంచుఁ దమఃపరంబనుచుఁ దేజంబంచుఁ దత్త్వంబటం
చానందంబనుచుఁ ఘనంబనుచు బ్రహ్మంబంచజంబంచు నా
నానామంబులు సచ్చిదాత్మకెసఁగుఁ దద్వస్తువే మోక్షసం
స్థానంబుఁ ఘటియించునంటివి వఖిలేశా! దత్తయోగీశ్వరా॥

శా॥ జారుల్ వెంటఁ బడంగఁ బింగళ ధనాశాస్ఫూర్తిఁ జేనుద్దికిన్
జేరందీయుచునుండియుండితుదఁ జింతించిచింతించియా
దారిన్ రోసి నిరాశయై పరమమోదంబుఁ గనెన్ గాన నా
శారాహిత్యమె మోక్షమంటివి పరేశా! దత్తయోగీశ్వరా॥

శా॥ మోహాదుల్ విడనాడి చిత్తమఖిలంబుఁ బ్రహ్మమందుంచితా
నూహింపన్ జొరవీయకుండవలె నార్యుండంచుఁ బోధించి లి
ప్సాహీనుఁ యదుభూమిపాలునిదరింపన్ జేసినావేమి నీ
మాహాత్మ్యంబుమహానుభావ పరమాత్మా! దత్తయోగీశ్వరా॥

మ॥ తమిమైనొండుకపోత మాత్మజకళత్రభ్రాతలుఁ దైవయో
గము చేతన్ వలలోఁదగుల్కొనినదుఃఖంబొందితానంద పో
యిమ్మృతింగాంచెఁ దనంతఁగాన మితి లేకెవ్వానితోనైన స్నే
హము సేయందగదంటి వౌనునిజమప్పా! దత్తయోగీశ్వరా॥

మ॥ ఘనభూతంబులు గాసివెట్టినను వీఁకన్ దైవ మేదించుచు
న్నను ధీరుండుపరోపకారసరణిన్ వర్జింపఁగారాదు మే

దిని వృక్షంబులు నావచోరచనకుఁ దృష్టాంతభూతంబులం
చును బోధించితి వేమి నీకత లుదంశా! దత్తయోగీశ్వరా।

మ॥ శ్రమమంచించుకయైన నెంచక నిజేచ్ఛావృత్తిఁ గల్మిన్ స్వకీ
యమహత్వంబునఁ గామధేనువుగ మాయం జేసి పైనాల్గువే
దములన్ గుక్కలఁగా నొనర్చికొని మోదంబొప్ప యజ్ఞాంగవృ
క్షముక్రిందన్ నివసించినావుగద యీశా! దత్తయోగీశ్వరా।

శా॥ ఈవేతండ్రివి నీవె బాంధవుఁడవీవే భ్రాతవీవేసఖుం
డీవే దాతవు నీవె నేతవుపరంబీవే యిహంబీవయం
చేవేళన్ స్మరియించుచుండెదను రావే నామొరాలింపవే
తేవే నీచరణావలంబము కృపాబ్ధీ! దత్తయోగీశ్వరా॥

శా॥ నక్తంబంచు నహంబటంచనకరణ్యాంబందు మౌనీశ్వరుల్
భక్తిశ్రద్ధలతోఁ దపంబునొనరింపం బూర్ణకారుణ్యసం
సక్తిన్ రూపముఁజూపి వారలకువిశ్వాసంబు సంధిల్ల నా
ముక్తిశ్యామ ననుగ్రహించితివి బాబూ! దత్తయోగీశ్వరా॥

శా॥ అధ్యానప్రకృతి భ్రమత్రివృదవిద్యా మోహమాయాపరా
దిధ్యేయాఖ్యలచేతఁ జెప్పఁబడునాది న్మాయ యద్దానినా
త్మధ్యానంబున యోగతంత్రములచేఁ దార్మ్మరు గాపింపదు
స్సాధ్యంబాపద మబ్బునంటివి మహేశా! దత్తయోగీశ్వరా॥

శా! లేదీవిశ్వముమున్ను గష్టసుఖముల్ లే విండ్లులే: విట్టిదే
హాదుల్ పూజ్యము మోక్షబంధము లసత్యంబుల్ వృధావీనినాఁ
గాదంచున్ బడిచత్తురంచజగ;రాకారమ్ముచేఁ జెప్పిప్ర
హ్లాదున్ మోదపయోధి ముంచితివిగాదా! దత్తయోగీశ్వరా॥

మ॥ ఎవరున్ జూచిన మృత్తికన్ జెదలుపుర్వోరీతి నార్జించు న
న్నిపనుల్ మాని యదేప్రకారముగఁ బూనిక్కన్ యోగియోగమ్మున
న్యపరత్వమ్మున నభ్యసింపవలెదానన్ ముక్తి చేకూఱునం
చుపదేశించితి వేమినీపలుకు బాబూ! దత్తయోగీశ్వరా॥

మ॥ ప్రతిసంవత్సర మార్గశీర్షమున సహ్యాగిరధిన్ దానమా
డితటంబందనఘాంబరావు పరిపాటిన్ వ్రాసి ఋగ్వేదమం
త్రతతిన్ జెప్పుచుఁ బూజసల్పుచుఁ బ్రమోదంబొప్పఁగృష్ణాష్టమీ
వ్రతమున్ జేసిన మోక్షమంటి వవికల్పా! దత్తయోగీశ్వరా॥

మ॥ ఇటస్వచ్ఛందయి తీర్థభూతుఁడయి తన్నే వేళలందున్ దలం
చుటచేతన్ స్పృశియించుటన్ జనుల సంశుద్ధాత్ములంజేయును
త్కటభావంబున యోగి నీరమువలెన్ దన్మార్గమున్ జూచుచుం
డుట సేవించుట భావ్యమంటివి యతీందూ! దత్త యోగీశ్వరా॥

మ॥ ఘనబాహాబల మొప్పజంభముఖరక్షశ్శ్రేణి స్వర్గంబుఁగై
కొని సింహాసన మెక్కి యెంతయును గగ్గోల్పాటుఁగల్గింప నీ
సున నాదిత్యులు నిల్వలేక శరణంచున్ నిన్నుఁ బ్రార్థింప నా
య్యసనవ్వారి కొసంగవే విజయమప్పా! దత్తయోగీశ్వరా॥

మ॥ సకలంబున్ విడనాడి యెన్నఁడయినన్ జాపన్న మాటందలం
పక నిత్యంబు గృహస్థు కష్టపడి సంపాదించి యెవ్వానికీ
యక తానున్ దినకుండనుంచికొను ద్రవ్యంబాత్మ వంశప్రణా
శకరంబంచు నిజంబుఁజెప్పితివధీశా! దత్త యోగీశ్వరా॥

శా॥ ప్రోదిన్ ధారుణి యోగసిద్ధిగలమర్త్యుం డెన్నఁడున్ నాశమున్
గ్లేదంబున్ బరిణామమున్ జననమున్ ఖేదంబుఁ గష్టంబునా
హ్లాదంబున్ గనఁడగ్నినగ్నివలె బ్రహ్మంబందునం జేరి దే
హాదుల్ లేక వెలుంగునంటివి నిరీహా! దత్తయోగీశ్వరా॥

శా॥ చీ చీ; గాలము చేత మీనముగడున్ జేట్పాటుఁగన్నట్లు జి
హ్వాచాంచల్యము చేత మానవుఁడు చావంగల్గుఁగానన్ బురా
ణాచార ప్రచయప్రసక్తిఁ బటుయోగాభ్యాససంపత్తి న
న్నీచాచారము వ్రాపునంటిగద తండ్రీ! దత్తయోగీశ్వరా॥

శా॥ నీమాహాత్మ్యవిధానముం దలఁచినన్ నీరూపముం జూచినన్
నీమంత్రంబు జపించినన్ హృదయమున్ నీపాదమందుంచినన్

స్వామీ! జన్మమునన్ దరిద్రుఁడయినన్ లక్ష్మీపరంధాముఁడై
తాములోకములందుఁ బూజ్యుఁడగుఁదాతా! దత్తయోగీశ్వరా

శా॥ ముందాజాహ్నవిఁ దానముం బ్రతిదినంబుం బైనఁ గోలాపురం
బందుం బూర్ణజపంబు మాతృపురి భిక్షాన్నంబు సహ్యాచలం
బందారాఁ శయనంబసాధ్యమగు చర్యల్ సేయుచున్ రేబవ
ళ్ళుందాపత్రియమంటకుండెదు కృపాళూ! దత్తయోగీశ్వరా॥

శా॥ చంద్రప్రజ్ఞఘుటిల్లు చందమున వ్యాసప్రోక్తమైనట్టి మా
ర్కండేయంబున రుద్రయామిళమునన్ స్కాందంబునం బైన బ్ర
హ్మాండంబందునఁ దానకీనమగు మాహాత్మ్యంబమేయంబు గా
నుండెన్ దానినెఱుంగువాఁ డెవఁడు బాబూ! దత్తయోగీశ్వరా॥

శా॥ దంబంబించుకలేని యోగకళాశోడంగూడి యొప్పారు జ్ఞా
నంబే ముక్తికి సాధనంబనియు నన్యంబైన నాముష్మికం
బుంబోఁగొట్టునటంచలర్జునకు సంబోధించి బోధించి త
త్త్వంబుం దెల్పితి వీజగంబునకు దేవా! దత్తయోగీశ్వరా॥

శా॥ అన్యం బేమియు లేదు "తత్త్వమసి" యన్ వ్యాహారమాలింపుమీ
విన్యాసంబున వాచ్యలక్ష్యముల నీవే చూచికొమ్మంచు యో
గన్యాయం బుపదేశముం జలిపి వీఁకంగార్తవీర్యార్జునున్
ధన్యుంజేసితివీవునన్నుఁ గనరాదా! దత్తయోగీశ్వరా॥

మ॥ ప్రతిలేనట్లు కులాచలంబున సుతార్థంబై విజృంభించి ఘో
రతపంబున్ బొనరించు నత్రిమునికిన్ బ్రహ్మాదిమూర్తిత్రయా
కృతివేషమ్మున దర్శనంబొసఁగి నేనే నీకు జన్మింపనుం
డితిఁబొమ్మంచు వరంబొసంగితివి తండ్రీ! దత్తయోగీశ్వరా॥

శా॥ వేదవ్యాసమునీంద్రుపుత్రుఁడు సముద్వేగంబునన్ ఖేదమా
పాదింపన్ శుకయోగి తద్భరమువోవన్ గోరిమోక్షంబుసం
పాదింపన్ దపమున్ బొనర్ప నపుడే ప్రత్యక్షమై వానికా
హ్లాదంబొప్పవరంబులిచ్చితివిగాదా? దత్తయోగీశ్వరా॥

శా॥ అంబాజ్ఞావిధిదాఁటఁ జాలక చతుర్యాదోనిధిక్షోణిభా
గంబుల్ గోవులుఁ బూర్ణదక్షిణలు గాఁగన్ దానులంగూడియా
గంబుల్ జేసిన జామదగ్న్యునకు వేడ్కన్ రేణుకాదేవిత
త్వంబుల్ దెల్పి యనుగ్రహించితివి తాతా!దత్తయోగీశ్వరా॥

మ॥ అనయంబున్ భవదీయగాథలన బ్రాహ్మ్యానందముంబొందిము
క్తినిగాంచన్ వలెనంచు నెంతయునుభక్తిన్ నీపదాబ్జంబులో
య్యనభావించెడు దీపకుండనెడి శిష్యగ్రామణిన్ వేదధ
ర్మునిచేతన్ దరియింపఁజేసితివి బాబూ! దత్తయోగీశ్వరా॥

శా॥ నీయౌదార్యముఁ జూచి నీగుణములన్ లెక్కింపనూహించి దీ
ర్ఘాయుష్మంతులు బ్రహ్మవేత్తలు మహీధ్రాంశంబులున్ భూరితా
రా యాదోనిధితోయబిందువులు గోత్రారేణువుల్ చాలమిన్
హేయం బీద్రు హీనాండమంచనిరి కాదే? దత్తయోగీశ్వరా॥

మ॥ భవముం బాపెదుగాని యాభవము నెప్పాటన్ విలోకింప నీ
భువనంబుంగలిగింతుగాని జననంబుంబొంద విద్దాని న
న్నివితాలన్ నశియింపఁజేయుదువుగానీ నాశముంబొంద నీ
వపురా? నీకత లేమనందుఁ బరమాత్మా! దత్తయోగీశ్వరా॥

మ॥ క్రమణన్ మాతృపురంబునం గమలతీర్థంబందు శ్రీ రేణుకా
క్షమయిన్ బొల్చి త్రిమూర్తిరూపమునని చ్చల్ ముచ్చటైయున్నదీ
క్షముఁగృష్ణామలకంబు దానిఁగనినన్ సర్వాఘముల్ వ్రావు మో
క్షము చేకూరునటంచుఁ జెప్పితి వశంకా! దత్తయోగీశ్వరా॥

శా॥ నానాయోగరహస్యతంత్రములు ప్రాణాయామ మాహాత్మ్యము
జ్ఞానప్రచ్యుతి సాధనంబమిత సంసార ప్రకారంబు వి
జ్ఞానోత్పత్తి విధానమున్ దెలిపి విశ్వాసంబుఁగల్గించి బ్ర
హ్మానందాంబుధిలోన ముంచితివి తాతా! దత్తయోగీశ్వరా॥

శా॥ అమ్మాటల్ పలుసారులేమిటికి మాయాకల్పిత మ్మీప్రపం
చ మ్మిద్దానిని నింద్రజాలమనుచున్ జాటింత్రు స్వప్నప్రపం

చమ్మంచుఁ బ్రకటింతు రాత్మవిదు లీ చందమ్ము గుర్తించి సా
ఖ్యమ్ముం గాంతురు యోగులంటివి మహాత్మా! దత్తయోగీశ్వరా॥

శా॥ శత్రుచ్ఛేద పరాయణుండనుచు విజ్ఞానప్రదుండంచు స
త్పాత్రుండంచు దయాపరుండనుచు విద్యానిర్మలుండంచు ద
త్తాత్రేయోపనిషత్తునన్ బరమమంత్రప్రోక్తమైనట్టి నీ
గాత్రం బెవ్వరికిం గోచరంబగు నసంగా! దత్తయోగీశ్వరా॥

మ॥ దరిలేకుండువొకప్డు సేవకులమీఁదన్ గోపదౌకప్డున్ దిగం
బరవేషంబును దాల్తు వొక్కపరి గర్వంబందె దొక్కంట భో
గరతిన్ గప్పెద వొక్కవేళ మునియోగం బొక్క మార్గం బెదీ
చరితంబుల్ బహుచిత్రముల్ జగదధీశా! దత్తయోగీశ్వరా॥

శా॥ కామ్ముల్ వచ్చిన యోగివైనఁ బలుటక్కుల్ వన్నువాస్త్రీలగీ
తమ్ముల్ విన్నను నాట్యముల్ గనిన వాద్యమ్ముల్ విలోకించినన్
సమ్మోదమ్మున ఋశ్యశృంగుఁడు వలెన్ వశ్యుండగుం గాన సం
గమ్ముల్ మానుట నేటుమంటివ విశంకా! దత్తయోగీశ్వరా॥

శా॥ పోవే సేవకులైన వారికడకున్ బోధింపవే జ్ఞానమున్
లేవేమోఁదు జగమ్ములందుఁ బగవారీ లేవె పరంధామా! వే
రావే యాశ్రితుఁడన్ జిదంబరుఁడ నన్ రక్షింపవే కావవే
నీవే దిక్కని నమ్మినాఁడ నిఁకఁదండ్రీ! దత్తయోగీశ్వరా॥

శా॥ నీరూపుండవు మోహహీనుఁడవు నిర్నిద్రప్రభావుండవా
చారోపద్రవ కామశూన్యుఁడవతి స్వచ్ఛుండవానందవి
స్తారాత్ముండవు నిష్ప్రయత్నుఁడవు వేదాంతైక వేద్యుండ వోం
కారాకారుఁడ వేమినీకళ లభంగా! దత్తయోగీశ్వరా॥

శా॥ శ్రీమంతుండగు నాయువిందుమతితోఁ జెన్నొంది పుత్రోదయ
క్షేమంబందఁ దపంబొనర్పఁ దయచేఁ జెండాడి హుండా సుర
స్వామిన్ దేవమహర్షి సంఘములుఁ దన్నన్ జాలుపుత్రాగ్రిగిన్
ధీమంతున్ నహుషాఖ్యునిచ్చితివి తండ్రీ! దత్తయోగీశ్వరా॥

శా॥ మూఢుండన్ గలుషాత్ముఁడన్ బడుఁడ దుర్మోహాంధుఁడన్ దుర్మద
వ్యాధుండన్ బహుకుత్సితుండ నవహాయుండన్ దరిద్రుండ ను
ద్గ్రాఢాచారుఁడ నన్యదూషకుఁడ నార్తుండన్ మహాద్రోహిన
ప్రాధుండన్ ననుఁబ్రోవ నీవగతి దేవా! దత్తయోగీశ్వరా॥

మ॥ చిరకాలంబుననుండి నీపదము లాస్తిక్యంబు నంధిల్ల నా
దగభావంబునఁ గొల్చుచుంటిఁ బరమార్థంబంటి నీవంటి ను
స్థిరసౌఖ్యంబు నొసంగుమంటిఁ బయినీచిత్తంబు నాభాగ్యమే
దరిఁజూపించెదవో కదా తుదకుఁదాతా! దత్తయోగీశ్వరా॥

శా॥ లోకంబందు భవద్విశేషముల నాలోకించి నీతత్వముం
మాకుం జెప్పుమటంచు మౌనినుతు లన్నా! వెంటవెంటన్ బడన్
జోకన్ నీవు హ్రదంబులో మునిఁగి యొన్నో దివ్యవర్షంబు ల
స్తోకప్రౌఢిఁ దపంబొనర్చితివి గాదో? దత్తయోగీశ్వరా॥

శా॥ జాగ్రత్స్వప్నములందుఁ గల్గు మరవస్థాకోటులన్ జూచి శో
కగ్రాహంబులపాలుగాక భయమున్ ఖండించి చిత్తమ్మునే
కాగ్రత్వమ్మున నుంచి యోగి పరమాహ్లాదమ్ము నొందుః మహో
దగ్రప్రౌఢి నటంచుఁ బల్కితివి తాతా! దత్తయోగీశ్వరా॥

మ॥ యమరాజేంద్రుఁడు నిన్నుఁజూచి మహనీయా! యేమి నీవూరకుం
డెద వీశక్తులు గల్గియుంచ మగ వానింజూచి నాకుండిరి
ర్వాది నల్వుర్ గురువుల్ నిశాకరముఖుల్ వారిన్ విలోకించి యి
వ్విధి నిర్వ్యాపృతి నుంటినంటివి దయాబ్ధీ! దత్తయోగీశ్వరా॥

మ॥ మహితోత్పత్తి వినాశవృద్ధులను ధర్మంబుల్ కళాకోటికే
రహినొప్పారి విధుల్ స్పృశింపవటులే ప్రారబ్ధదుఃఖంబుల
స్వహమున్ [illegible]మునొంచు నాత్మ నెప్పుడైనన్ ముట్టఁబోవంటివో
మహనీయా! యిది జ్ఞానికే తెలియుఁజుమ్మా; దత్తయోగీశ్వరా॥

శా॥ భానుండాత్మకరంబులన్ జలము సంపాదించి కాలంబురాఁ
గానాపైనెటులిచ్చునో యటుల సంఖ్యావంతుఁ డిద్ధాత్రి నెం

తేనిం సామ్యుఁగడించి పాత్రుఁడగువాఁ డే తేరఁగా వాని కా
పైనీయన్ వలె దానినంటి వఫునప్పా! దత్తయోగీశ్వరా॥

మ। తగుపక్షంబులు గల్గువాఁడనని విద్యాగంధసంశూన్యుఁడా
పొగరుంబోతు కృశానుపైకి శలభంబుంబోలె విద్వాంసుపై
కొగురుంగాని నశించితీఱుఁ ద్రుటిలోనేయంచు భాషించి నా
వగునయ్యా, యిది వేదవాక్యముగదయ్యా! దత్తయోగీశ్వరా॥

మ। శ్రమమంచెంచక తేనెటీగలతికాంక్షన్ దేనియన్ జేర్చి చే
ర్చి మహిన్ మర్త్యులపాలుసేయు నటులిస్సీ? లోభి కష్టించి వి
త్తమునార్జించి దురాశచేతఁ దుదరన్ దాఁదాఁకకుండన్ మహా
ర్తి మెయిన్ దొంగలపాలుసేయుననవే! శ్రీదత్తయోగీశ్వరా॥

శా। దారిన్ బోవుచుఁ జూచి విభ్రమముచేతన్ రౌప్యమున్ శుక్తియం
దారోపించెడురీతి నీజగమునాద్యంబైన సద్వస్తువం
దారోపింతురు మూఢులాభ్రమముయోగాభ్యాసవేదాంత సం
స్కారాప్తిన్ నశియించునంటివి మహాత్మా! దత్తయోగీశ్వరా॥

శా॥ భార్యా బాంధవపుత్రగేహధన సంబంధంబులందున్ మహా
దార్యంబొప్పమమత్వమున్ విడిచి బ్రహ్మమ్మందుఁగ్రీడించు చా
తుర్యంబుండినవాఁడు ముక్తుఁడగునెందుంగాని యీవట్టి గాం
భీర్యంబుల్ గడుఁదిండిచేటనవె స్వామీ! దత్తయోగీశ్వరా॥

మ॥ అనుమానింపక వేటకాఁడు పటులక్ష్యంబుంచి బాణంబునన్
దన ప్రక్కన్ జనువట్టి రాజునయినన్ దాఁజూడకున్నట్టు లా
యనశ్వాసంబులఁబట్టి చిత్తమున బ్రహ్మైక్యంబుసాధించు న
మ్మునికాంచంచితరంబునంటివది యేమో? దత్తయోగీశ్వరా॥

శా। శీతోష్ణాదులతోఁ బెనంగినను విస్తీర్ణక్షమాదేహస
స్యాతుండైనను యోగి గంధజలసంయుక్తస్థితిన్ బొల్చియున్
వాతంబెవ్విధినందు సక్తతను జెందంబోకవర్తించు నా
రీతిన్ లగ్నతఁగాంచఁ డెందుననవే! శ్రీదత్తయోగీశ్వరా॥

మ॥ అతిశక్తిన్ బరిచారులుండినను దేహంబెంతయున్ దార్ఢ్యసం
యుతమైనన్ సకలేంద్రియంబుల బలంబున్నన్ బుధుండే క్రియా
రతినాశింపక దైవయోగమున సంప్రాప్తించునద్దాని సం
తతతృప్తిన్ గనునంటివొప్పనిది తాతా! దత్తయోగీశ్వరా॥

శా॥ చీమల్ వెట్టినపుట్టలో నిమిడి విస్తీర్ణప్రభావంబునన్
బామున్నట్టుల యోగియున్ సదనయత్నంబేదియున్ లేక ని
స్సీమానందముచేఁ బురాకృతమునన్ శేషించి ప్రాప్తించు నా
భూమిన్ దానివసించునంటివి స్వయంభూ! దత్తయోగీశ్వరా॥

శా॥ మిధ్యాలాపములన్ బ్రయోజనములేమిన్ జేసినీవప్పుడ
ష్టాధ్యాయంబులతోడఁగూడిబహువిన్యాసంబులన్ ధాత్రినా
రాధ్యంబౌనవధూతగీతలఁ గుమారస్వామికిన్ జెప్పిదు
స్సాధ్యంబైన శమంబొసంగితి వధీశా! దత్తయోగీశ్వరా॥

మ॥ జలజస్వస్తికసిద్ధవీరశవ నిశ్వాసోత్కటాద్యాసనం
బులునోంకారముఁ దద్విధానముఫలంబుల్ వృత్తిగుర్తించిమా
నులు యోగక్రియమభ్యసించునెడ నన్యూనాణిమాద్యష్టసి
ద్ధులు ప్రాప్తించెడినంటివీవు గుణసింధూ! దత్తయోగీశ్వరా॥

మ॥ మొదటన్ నాలుగుసాధనంబులనుసంపూర్తిన్ సమార్జించియా
పిదపన్ దేశికునాత్మదైవముగ సంప్రీతిన్ బ్రపూజించి త
న్మృదువాక్యామృతమానియాని విబుధుండే ప్రొద్దునానందవా
రిధిలో మున్గునటంచుఁ బల్కితివి తండ్రీ! దత్తయోగీశ్వరా॥

శా॥ జ్ఞానాత్ముండయిసంగభీతిమెయి లోకంబున్ వివర్జించి బ్ర
హ్మానందంబున సవ్యపుత్రునకయో మంత్రౌషధశ్రాంతులె
న్నేనిం జేసిద్ధిబన్నుఁ డొక్కఁడుగుణంబేలేమి నీ యొద్దరాఁ
గానాబాసనెఱుంగఁ జేసితి వభంగా! దత్తయోగీశ్వరా॥

శా॥ ఆదిన్ యోగిచరాచరాత్మక పదార్థాంతహితుండైసనా
హ్లాదంబొప్పఁదిరంబుగాఁదనకు బ్రహ్మత్వంబు భావించుచున్

మీఁదన్ వాయువు చిమ్మమేఘములతో మిన్నంటకున్నట్లులన్
దాఁదల్లగ్నత నొందఁడంటివి మహాత్మా! దత్తయోగీశ్వరా!

శా॥ తానత్యోభ్యపరిగ్రహుండగుచు నాత్మధ్యానయోగానుసం
ధానాసక్తిఁ జరించుచున్ విబుధుఁడూర్ధ్వప్రాప్తియున్ గల్గియు
న్న్యాసప్రౌఢిఁ గృశానుఁడుం బలె నుపాస్యుండై మహాపావనం
తానంబుల్ దహియించు నగ్నివగునన్నా! దత్తయోగీశ్వరా!

శా॥ నానాపక్షులు తన్ని మాంసమయపిండం బెత్తి కొపోయినన్
దానాన్ విడిగోరువంక సుకమున్ గన్నట్లు విద్వాంసుఁడై
ద్దానిన్ సంగ్రహముం బొనర్పఁదగ దద్దానన్ సుఖంబూడున
త్యానందంబుఁ దొలంగునంటివనవద్యా! దత్తయోగీశ్వరా!

శా॥ కాయన్ బండుగఁ జేసి పండు నొకప్రక్కన్ గాయగాఁ జేసి కే
లీయంత్రంబున నైంద్రజాలికుఁడు వోలెన్ లోకనాథుండు మా
యాయోగంబున సర్వజంతువుల సవ్యాపారులన్ జేసి సా
ఖ్యాయానంబుల పాలఁద్రోయుననవయ్యా? దత్తయోగీశ్వరా!

శా॥ నారీయంత్రమునందుఁ జిక్కునెడ నానాకష్టముల్ గల్గు దే
హారోగ్యంబు నశించు యోగము విషంబై తోఁచు సౌందర్యమ్ము ఘ
స్తారంబై తల కెక్కుఁగాన నది ప్రజ్ఞావంతుఁ డేవేళ ని
స్సారంబంచుఁ ద్యజించునంటివి నిరాశా! దత్తయోగీశ్వరా!

శా॥ ఆక్షేపంబులు మానిజ్ఞానియగువాఁ డాయాత్మలన్ శక్తులై
విక్షేపావరణమ్ములున్న వనుచున్ వీక్షించి మాయాప్రభా
వాక్షిప్తంబు జగంబటంచెఱిఁగి బ్రహ్మైక్యంబు సాధించుచో
నక్షయ్యంబగు సౌఖ్యమబ్బుననలేదా? దత్తయోగీశ్వరా!

శా॥ సంబంధంబుఁ ద్యజించి మూఁడుగుణముల్ సంధిల్లఁగా మూఁడురూ
పంబుల్ దాలిచి మూఁడుతానములలో వర్తించుచున్ మూఁడువే
దంబుల్ స్తోత్రము సేయ ముజ్జగములన్ దండించుచున్ మూఁడు కా
ర్యంబుల్ సేసెద వేమి నీచరిత మార్యా! దత్తయోగీశ్వరా!

శా॥ నానారోగులకౌషధంబుల ప్రదానంబుం బలెన్ జంతుసం
తానంబుం దెవరేది కావలయు నన్నన్ వారికా తత్త్వవి
జ్ఞానం బిచ్చి కృతార్థులన్ జలుపుచున్ సర్వంసహాచక్రము
న్యాన ప్రౌఢిమ నేలుచుండెదవు బాబూ! దత్తయోగీశ్వరా॥

శా॥ సోముండందురు విష్ణువందురు మహేశుండంద్రు సత్తంద్రు ని
ర్నాముండందురు బ్రహ్మమందురు మహీరాట్టంద్రు చిత్తందురా
రాముండందురు కాముఁడందురు పరివ్రాట్టందు రోమంద్రు స్వ
ర్ధాముండందురు నిన్ను జ్ఞానులు మహాత్మా! దత్తయోగీశ్వరా॥

శా॥ ఆశేషాచలనాథుఁ గొల్చినను విద్యాబుద్ధులన్ నేర్చినన్
గాశీసేతుగయాప్రయాగముల నుత్కంఠామతిన్ జూచినన్
రాశీభూతకళాప్రమైన పరమార్థ జ్ఞానసంపత్తి లే
కాశాపాశము ద్రెళ్ళదంటివి మహాత్మా! దత్తయోగీశ్వరా॥

శా॥ కలుషంబింతయు లేసి వృత్తమున యోగభ్రష్టుఁ డాద్రవ్యవం
తులవంశంబునఁ బుట్టు యోగికులమందున్ బుట్టు నీ రెంటిలో
పల రిక్తుండగు యోగివంశమది దుష్ప్రాప్యంబు మోఘంబు ప
ర్వ్యాలకున్ సాధ్యముగాదటంచనవె బాబూ! దత్తయోగీశ్వరా॥

శా॥ యుక్తంబీపని సర్వయోగములలో నుత్కృష్టయోగంబు త
న్ముక్తిన్ గూర్చుఁ బయిన్ సుమంతయు ఫలంబున్ గోరకుండన్ మహా
వ్యక్తిన్ జేసిన సర్వకర్మములు బ్రహ్మత్మైక్యసంధానసం
యుక్తత్వమ్ము ఘటించునంటివి శుభంయూ! దత్తయోగీశ్వరా॥

శా॥ రాగద్వేషములన్ వహించి ధనపుత్రభ్రాతృసౌభాగ్యభా
ర్యాగేహమ్ములయందు లోలుఁడయి సత్యంబీప్రపంచంబు సం
యోగంబే పరముప్రమోదమనుచున్ మూఢుండు సంసారకా
రాగారంబునఁ జిక్కునంటి వవికారా! దత్తయోగీశ్వరా॥

మ॥ అనఘుల్ యోగపరాయణుల్ యతులు బ్రహ్మజ్ఞానసంపన్నులో
య్యనసీచంబగు గడ్డిపోఁచగతి ద్రవ్యంబెంతయున్ గాలనై

సనాకప్డున్ స్పృశియింప రజ్జు లతితృష్ణాబద్ధులై గవ్వనై
ననిధానంబుగఁ జూతురంటి వవితంద్రా! దత్త యోగీశ్వరా॥

మ॥ స్వగుణశ్లాఘన తాంతి యార్జవ మహింసాబుద్ధి నిర్దంభవృ
త్తి గురూపాసన యాత్మనిగ్రహము సాధియ స్త్వమున్ స్థైర్యమున్;
నిగమాచారముఁ గల్గియుండు నెడ సందేహంబు లేకాతఁడే
భగవంతుండగునంచుఁ దెల్పితివి దేవా! దత్తయోగీశ్వరా॥

శా॥ అంబుస్తోమపరీవృతంబయి గభీరాకారముం దాల్చు సం|
ద్రంబందే సలిలమ్ము దూఁకినటులన్ సంకల్పముల్ లేక యో
గంబుం బూనినవాసిఁ గామములు వీఁకన్ బైకొనుం గాని చి
త్తంబుం లోఁగొనఁ జాలవంటివి మహాత్మా! దత్తయోగీశ్వరా॥

శా॥ క్షాంతిం గర్మవిభాగముం గుణవిభాగంబుం విమర్శించి ని
శ్చింతాత్ముండయి యోగి హానిపయి దృష్టిం నిల్పకాసక్తినా
వంతైనం గనఁబోక యింద్రియనికాయంబుం నిరోధించి యా
ద్యంతాకారముఁ గాంచునంటివి నరీహా! దత్తయోగీశ్వరా॥

శా॥ గంగాస్నానము సర్పినం వివిధ యాగంబుల్ విలోకించినం
సంగీతంబులు పాడినం సకలపుణ్యక్షేత్రముల్ ద్రొక్కినం
సంగంబుం విడనాడకున్న యెడ మోక్షంబబ్బఁ బోదంచు న్నీ
భంగిం భక్తుల మేలుకొల్పితివి దేవా! దత్తయోగీశ్వరా॥

శా॥ రాగంబొప్పఁగ సర్వభూతములు నిద్రం జెందు కాలంబునం
యోగిశ్రేష్ఠుఁడు మేలుకాంచు నవి దుర్యోగంబునం మేల్కొనం
దాఁగన్నుంగవమూయు సంగభవసంత్రాసంబు చేసనటి వ
య్యాగూఢార్థ మెవండెఱుంగు నిది దేవా! దత్తయోగీశ్వరా॥

శా॥ వైరివ్రాతమునందు బాంధవులపైఁ బాపాత్ములన్ దిష్టులం
దూరం గానమందు భోజ్యములయం దుచ్ఛిష్టమందుం సమా
కారంబైన మనంబుగల్గి సత మోంకారంబు ధ్యానించు యో

॥ కళలందాత్మకళల్ గవీశ్వరులలోఁగావ్యుండ వాఙ్మైని రు
ద్రులలో శంకరుఁడన్ గిరీంద్రములయందున్ మేరుశైలంబ సి
ద్ధులలోనన్ గపిలుండ దేవమునులందున్ నారదుండన్ మృగం
బులలోనన్ హరినంచుఁ బల్కితివి బాబూ! దత్తయోగీశ్వరా॥

శా॥ దేహంబం దభిమానమున్ విడిచి సందేహంబులన్ ద్రుంచి దు
ర్వ్యాహారంబుల జోలికేగక నిదిధ్యాసాబలంబొంది ని
ద్రాహారంబులుమాని యోగి పరమాహ్లాదమ్మునన్ బ్రహ్మమున్
సోహంభావముచే నెఱుంగు ననలేదా! దత్తయోగీశ్వరా॥

శా॥ రాగాసక్తి భయమ్ము మాంద్యముఁ గ్రియారంభం బదతుత్వము
ద్వేగంబున్ స్పృహ పక్షపాతము మహాద్వేషంబుఁ జిత్తార్తియున్
భోగం బస్థిరవృత్తి దుఃఖమును సంమోదమ్ము వర్జించినన్
యోగంబబ్బుఁ దిరంబుగా ననవె బాబూ! దత్తయోగీశ్వరా॥

॥ పరమజ్ఞానము గల్గి యంతమున నిర్బంధంబు లేకుండ ను
త్తరమోదంబున నర్చిరాదిపథమందున్ బోవువాఁడెన్నఁడున్
[illegible]లన్ రాఁడిఁక ధూమమార్గమునఁ జన్నన్ వానికావృత్తి న
శ్వరమే కల్గు నటంచుఁ దెల్పితివి తాతా! దత్తయోగీశ్వరా॥

శిష్టాచారములాచరించినను నాక్షేపంబు లేకుండ జ్యో
ష్టోమాదిమఖంబులన్ జలిపినన్ దీర్థంబులన్ గ్రుంకినన్
[illegible]స్నమ్ము లొసంగియున్నఁ బునరావృత్తిక్షయం బబ్బ దు
ష్టజ్ఞానము లేని వాని కనలేదే? దత్తయోగీశ్వరా॥

[illegible]చింతయు లేక యొక్కమొగి నిశ్వాసంబులన్ నిల్పి యు
[illegible]దక దేహమున్ మఱచి చిత్తశ్రాంతితో నూర్ధ్వ కుం
[illegible]డలుగొందుదానిఁ గనుఁగొన్నన్ వాఁడు సంసార బా
[illegible]డంచుఁ బల్కితివి తాతా! దత్తయోగీశ్వరా॥

[illegible]దు కామమాఁగదు పయిన్ గ్రూరత్వమెచ్చుయ్యె దు
బది నిల్వనీయదు దురాశాదేవి పైకెక్క దు

ష్పాపంబుల్ దహియించుచుండెనిఁక నప్పా! నేను సంసారసం
తాపంబున్ భరియింపఁజాల దరి లేదా? దత్తయోగీశ్వరా॥

శా॥ స్వాంతస్ఫూర్తి చెలంగ నే నొకటి నిన్ బ్రార్థించుచున్నాఁడ వి
భ్రాంతిన్ సంశమింపఁ జేయువలె మార్గంబీవలెన్ గర్వవి
క్రాంతిన్ గొంతయడంగఁ ద్రొక్కవలె వీఁకన్ నాకీఁకన్ గ్రోధవి
శ్రాంతిన్ గొంచ మనుగ్రహింపవలె నీశా! దత్తయోగీశ్వరా॥

శా॥ ఎన్నో జన్మములెత్తి పుట్టుతుదకే నీజన్మమందైన నో
యన్నా! నిన్నునుతింపఁగాఁ గలుగు భాగ్యంబొందినానింక నీ
జన్నంబుల్ పనిలేదు నాకు వివిధాచారంబులేలయ్య? ది
వ్యాన్నంబుల్ చవిలేనివయ్యె మహనీయా! దత్తయోగీశ్వరా॥

మ॥ పొరలేకుండ రచించి పద్యశతకంబున్ నేఁడు నీకే చిదం
బరుఁడన్ నేను త్వదేకనిష్ఠయగు సద్భక్తిన్ సమర్పించితిన్
గరుణాసాంద్రకటాక్షవీక్షణములన్ గన్నెత్తి నన్ జూడవే
దరిలేదంటి జనుండనంటి ననవద్యా! దత్తయోగీశ్వరా॥

గద్య. ఇది శ్రీమత్పరమపవిత్ర భారద్వాజసగోత్ర పిశుపాటివంశకలశాంబు
పూర్ణసుధాకర చిదంబర సుధీపాత్ర సీతారామ పుత్ర కనకాంబాగర్భ
శుక్తిముక్తాఫల పరమేశ్వరీ వరప్రసాద లబ్ధ వివిధావధానసుకవితాశక్తి
చిదంబరశాస్త్రి ప్రణీతంబగు శ్రీదత్తాత్రేయ శతకము సర్వము
సమాప్తము.

శ్రీ శ్రీ శ్రీ

ర్న
తె వ
గీశ్వరా॥
దిష్టులం
ర్న సమా
ంచు యా

బ్ర॥ శ్రీ శతావధాని పిశుపాటి చిదంబరశాస్త్రి [illegible]

శ్రీరామాంజనేయనాటకము	రు 0—10—0
సుబ్రహ్మణ్యేశ్వరీయము	రు 0—4—0
శృంగారభూషణము	రు 0—3-
నబాబుపేట శతావధానము	రు 0—1
దత్తాత్రేయశతకము	....
హరిశ్చంద్రనాటకము (అచ్చగుచున్నది)	

శ

మ॥

కలానిలయకార్యస్థానము
కరవది, గుంటూరు